రైతు స్వరాజ్య వేదిక

# కౌలు రైతులపై అధ్యయనం నివేదిక 2022

# ఆంధ్రప్రదేశ్

**పంట సాగుదారుల హక్కుల చట్టం (2019) అమలు తీరు,**
**కౌలు రైతులకు రైతు భరోసా, ఇతర ప్రభుత్వ పథకాల లబ్ధి**

## మొదటి భాగం



# నేపథ్యం

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయంలో అత్యంత ముఖ్యమైన పాత్ర వహిస్తూనే, అత్యంత దుర్బల స్థితిలో వున్నవారు కౌలు రైతులు. వారిని "పంట సాగుదారులు" లేదా కౌలు దారులు అని కూడా అంటారు.

కౌలు రైతులు తీవ్ర దుస్థితిలో ఉండడానికి కారణం – వారు మూడు విధాలుగా దెబ్బ తింటున్నారు. మొదటగా, ఇతర రైతులతో పోలిస్తే భూమి కౌలు చెల్లించవలసి ఉంటుంది కాబట్టి వారి పంట సాగు ఖర్చులు మరింత ఎక్కువగా ఉన్నాయి. రెండవ పెద్ద నష్టం వారికి ప్రభుత్వ సహాయం అందక పోవడం – వడ్డీ లేని పంట రుణాలు, రైతు భరోసా, పంట బీమా, పంట నష్ట పరిహారం వంటివి. మూడవ విషయం – వారు అప్పుల కోసం యాజమానుల పై, వ్యాపారుల పై ఆధార పడటంతో అధిక వడ్డీ లతో బాటు వారు పంట అమ్మకం, ఎరువుల కొనుగోలు వంటి విషయాలలో కూడా తమకు అప్పు ఇచ్చిన వారి ఆధిపత్యంలోనే నడవ వలసి వస్తుంది.

ఆంధ్ర ప్రదేశ్ లో కౌలు రైతులు పెద్ద సంఖ్యలో ఆత్మహత్య చేసుకుంటున్నారు. రైతు స్వరాజ్య వేదిక విశ్లేషణ ప్రకారం రాష్ట్రంలోని రైతు ఆత్మహత్యాలలో 75% కౌలు రైతులవే.

***అధ్యయనం సమయంలో కౌలు రైతు ఆత్మహత్య***

ఫిబ్రవరి 13, 2022 రోజున తూర్పు గోదావరి జిల్లాలో మేము చూసిన దృశ్యం కౌలు రైతుల వాస్తవికతను మనకు గుర్తుచేస్తుంది. మా బృందం అయినవిల్లి మండలం నేదునూరు గ్రామానికి చేరుకోగానే, ఇసుకపట్ల సత్యనారాయణ కిందటి రోజు (ఫిబ్రవరి 12, 2022) న ఆత్మహత్యకు పాల్పడినట్లు మాకు సమాచారం అందింది. సత్యనారాయణ 10 సంవత్సరాలుగా భూమిని కౌలుకి తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు, గత మూడేళ్లుగా తీవ్రమైన పంట నష్టాన్ని చవిచూస్తున్నాడు. 2021 ఖరీఫ్ లో ఎదుర్కొన్న పంట నష్టంతో బస్తాల రూపంలో కౌలుగా చెల్లించాల్సిన ధాన్యాన్ని కూడా చెల్లించలేకపోయాడు. ముందు రోజు భూ యజమాని ఇంటికి వచ్చి అందరి ఎదురుగా కౌలు చెల్లించాలి అని వత్తిడి తెచ్చాడు. అప్పుల భారంతో పాటు తాను ఎదుర్కొన్న అవమానంతో కుంగిపోయి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

## కౌలు రైతుల గుర్తింపు కొరకు చట్టాలు

ఆంధ్రప్రదేశ్ లో 2019 లో అధికారంలోకి వచ్చిన వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, రైతు భరోసా పథకంతో సహా అన్ని పథకాలలోను కౌలు రైతులను గుర్తించి కలుపుకుని పోవటానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించింది. 2019 లో రాష్ట్ర అసెంబ్లీ ఆంధ్ర ప్రదేశ్ పంట సాగు దారుల హక్కుల చట్టాన్ని (2019) ఆమోదించింది, దానితో 2011 నాటి ఆంధ్ర ప్రదేశ్ భూ అధీకృత సాగుదారుల చట్టం రద్దయింది. ఈ కొత్త చట్టం 'కౌలు భూముల సాగుదారులకు' అంటే కౌలు రైతులకు పంట సాగుదారుల హక్కుల కార్డులను (సిసిఆర్ సి) జారీ చేయటానికి వీలు కల్పించింది

2011 నాటి భూ అధీకృత సాగుదారుల చట్టం కౌలు రైతులను గుర్తించి వారికి రుణ అర్హత కార్డులను (ఎల్ ఇ సి) జారీ చేయటానికి వీలు కల్పించింది. ఈ చట్టం ప్రకారం సాగుదారులు తాము ఒక ఏడాది కాలం పాటు కౌలుకు తీసుకున్న భూమి వివరాలతో రెవెన్యూ అధికారులకు ఒక సాదా దరఖాస్తు చేయాల్సి ఉండేది. ఒక గ్రామం నుండి అటువంటి దరఖాస్తులను అందుకున్న రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించి దరఖాస్తు చేసుకున్న సాగుదారులు రాబోయే సంవత్సరానికి ఆ భూములను నిజంగా కౌలుకు తీసుకున్నదీ లేనిదీ ధృవీకరించాల్సి ఉండేది. ఆ తర్వాత వారికి రుణ అర్హత కార్డులను ఇచ్చేవారు, వాటి ఆధారంగా కౌలు రైతులు వ్యవసాయ రుణాలు, పంట బీమా తదితర పథకాలకు అర్హత పొందేవారు.

కానీ 2019 లో అధికారం లోకి వచ్చిన వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతపు) కౌలుదారీ చట్టం 1956, 2011 భూ అధీకృత సాగుదారుల చట్టం ను కూడా రద్దు చేసింది. తద్వారా

ప్రభుత్వం, కౌలు దారి చట్టం కారణంగా తమ పట్టా భూములకు ప్రమాదం ఏర్పడవచ్చని ఆందోళన పడుతున్న భూయజమానులు భయాలను తొలగించటానికి ప్రయత్నించింది.

***ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల చట్టం,2019 తెచ్చిన కీలకమైన మార్పులు:***

- పంట సాగుదారు హక్కుల కార్డు (సిసి ఆర్ సి ) దరఖాస్తు పై భూ యజమాని సంతకం అవసరం ఉంటుంది. సి సి ఆర్ సి అనేది భూ యజమానికీ, సాగుదారులకీ మధ్య 11 నెలల అత్యధిక కాల పరిమితి కి కుదిరే ఒప్పందంగా పేర్కొన్నారు.
- ·2011 నాటి భూ అధీకృత సాగుదారుల చట్టం ప్రకారం ఎల్ ఇ సి కార్డుల కోసం చేసే దరఖాస్తులో భూ యజమాని సంతకం అవసరం లేదు. కౌలుదారు తాను కౌలుకు తీసుకునే భూమి వివరాలను దరఖాస్తులో ఇస్తే సరిపోయేది, గ్రామసభ ద్వారా ఆ వివరాలను ధృవీకరించి కార్డులు ఇచ్చే బాధ్యత ఎమ్ ఆర్ ఓ, వి ఆర్ ఓ లదే.
- ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల చట్టం, 2019 కింద ప్రకటించిన నియమాలు, సిసిఆర్ సి కార్డు పై యజమాని సంతకం చేసేందుకు గ్రామ రెవెన్యూ అధికారి లేదా గ్రామ వాలంటీర్ భూ యజమానిని - సాగుదారును ఒకచోటకు తెచ్చే పనిని నిర్వహిస్తారని ప్రకటించారు. గ్రామ సచివాలయం కూడా భూ యజమానితో వీడియో ద్వారా కానీ లేదా సిసిఆర్ సి పై సంతకం స్కాన్ కాపీ సంపాదించటం ద్వారా కానీ ఈ ప్రక్రియను నిర్వహించాలని కూడా ఆ నియమాలు ప్రకటించాయి.
- సిసిఆర్ సి కార్డులున్న వారు పొందే ప్రయోజనాలను ఈ చట్టం ప్రత్యేకించి హక్కుల అర్హతలుగా పేర్కొంది, అంటే వారు ప్రయోజనాలను పొందటానికి అత్యధిక స్థాయి జవాబుదారీతనాన్ని కల్పిస్తుంది. ప్రత్యేకించి ఈ చట్టం సెక్షన్ 7 లో "బ్యాంకర్ల బాధ్యత" గా ఈ కింది రెండు అంశాలను పేర్కొంది: (అ ) సాగుదారు పంట రుణాన్ని పొందటానికి పంట సాగుదారు హక్కుల కార్డు సరిపోతుంది. సి సి ఆర్ సి కార్డు కలిగిన వారి నుండి మరే ఇతర పత్రాలను అడగకుండా బ్యాంక్ పంట ఋణం మంజూరు చేసి పంపిణి చేయాల్సి ఉంటుంది. (ఆ) సాగుదారు బాకీ వున్న ఎటువంటి రుణాలను వసూలు చేయటానికి బ్యాంకర్లు ఆ సాగు భూమిని జప్తు చేయరాదు.

## రాష్ట్రంలో కౌలు రైతుల సంఖ్య

రాష్ట్రంలో కౌలు రైతులు పెద్ద సంఖ్యలో ఉన్నారన్న విషయాన్ని ప్రభుత్వం చాలా కాలం క్రితమే అధికారికంగా గుర్తించింది.

***రాధాకృష్ణ కమిషన్:*** ప్రొఫెసర్ ఆర్. రాధాకృష్ణ ఛైర్ పర్సన్ గా వున్న ఆంధ్ర ప్రదేశ్ సుస్థిర వ్యవసాయ అభివృద్ధి కమిషన్ - ఎన్ ఎస్ ఎస్ ఓ 70 వ రౌండ్ భూమి, పశు సంపద సర్వే గణాంకాల ఆధారంగా రాష్ట్రంలో 24.25 లక్షల కౌలు రైతులు వున్నారని అంచనా వేసింది. వారిలో 6.19 లక్షలు పూర్తిగా భూమి లేని కౌలు రైతులు, 18.03 లక్షల మంది స్వంత భూమితో బాటు కౌలు భూమిని సాగు చేస్తున్న రైతులు ఉన్నారు. రాష్ట్రంలోని మొత్తం 60.73 లక్షల హెక్టార్ల సాగు విస్తీర్ణంలో 27.15 లక్షల హెక్టార్లను, అంటే 44 శాతం విస్తీర్ణాన్ని కౌలు రైతులు సాగుచేస్తున్నారని అంచనా వేస్తున్నారు.

***ప్రభుత్వశాఖల అంచనాలు - CCRC లక్ష్యాలు***

2015 లో రెవెన్యూ శాఖ, 2021 లో వ్యవసాయ శాఖ జిల్లాల వారీగా కౌలు రైతుల అంచనాలు (సాక్షి వార్తాపత్రిక, జూన్ 12, 2021 నివేదించినట్లు) కింది పట్టికలో ఇవ్వబడ్డాయి. దీనిలో వేసిన 16 లక్షల మంది అంచనా రాధాకృష్ణ కమీషన్ నివేదిక ప్రకారం వేసిన 24.25 లక్షల మొత్తం కంటే చాలా తక్కువగా ఉంది. చివరి కాలం, 2021 లో రెవెన్యూ శాఖ జారీ చేసిన బ్రోచర్‌లో CCRC కార్డ్‌ల కోసం ప్రభుత్వం నిర్దేశించిన అధికారిక లక్ష్యాలను అందిస్తుంది. శాఖా పరమైన లక్ష్యాలు కూడా రాష్ట్రంలో ఉన్న మొత్తం కౌలు రైతులలో కొంత భాగం మాత్రమేనని గమనించాలి.

| జిల్లా | కౌలు రైతుల సంఖ్య శాఖాపరమైన అంచనాలు, 2015 | కౌలు రైతుల సంఖ్య శాఖాపరమైన అంచనాలు, 2021 | 2021లో CCRC లక్ష్యం |
|---|---|---|---|
| శ్రీకాకుళం | 64,000 | 65,199 | 20,500 |
| విజయనగరం | 62,000 | 63,453 | 21,000 |
| విశాఖపట్నం | 40,000 | 31,802 | 7,500 |
| తూర్పు గోదావరి | 2,50,000 | 2,43,742 | 85,500 |
| పశ్చిమ గోదావరి | 3,20,000 | 3,55,716 | 1,45,500 |
| కృష్ణ | 2,00,000 | 1,96,372 | 42,000 |
| గుంటూరు | 2,30,000 | 1,61,338 | 51,000 |
| ప్రకాశం | 1,20,000 | 1,20,146 | 35,000 |
| SPS నెల్లూరు | 90,000 | 1,09,643 | 40,000 |
| చిత్తూరు | 40,000 | 1,37,761 | 18,000 |
| YSR కడప | 50,000 | 17,348 | 5,000 |
| అనంతపురం | 40,000 | 54,941 | 20,500 |
| కర్నూలు | 1,19,000 | 43,022 | 8,500 |
| **మొత్తం** | **16,25,000** | **16,00,483** | **5,00,000** |

***కౌలు రైతులకు జారీ చేసిన CCRC/LEC వాస్తవ సంఖ్యలు***

2019-20, 2020-21 సంవత్సరాలలో జిల్లాల వారీగా జారీ అయిన CCRC/LEC సంఖ్యల వివరాలు సమాచార హక్కు చట్టం (RTI) ద్వారా రైతు స్వరాజ్య వేదిక సేకరించినది కింది పట్టికలో ఇవ్వబడినది.

| జిల్లా | LEC జూన్-జూలై 2019 | CCRC అక్టోబర్ 2019 - మార్చి 2020 | CCRCs ఏప్రిల్ 2020 - మార్చి 2021 | కౌలు రైతుల అంచనా 2021 | CCRC % of 2021 అంచనా |
|---|---|---|---|---|---|
| శ్రీకాకుళం | 20,754 | 10,412 | 3,721 | 65,199 | 6% |
| విజయనగరం | 18,354 | 10,158 | 10,728 | 63,453 | 17% |
| విశాఖపట్నం | 12,579 | 4,534 | 5,801 | 31,802 | 18% |
| తూర్పు గోదావరి | 1,63,718 | 76,593 | 1,11,045 | 2,43,742 | 46% |
| పశ్చిమ గోదావరి | 2,60,510 | 66,160 | 1,08,527 | 3,55,716 | 31% |
| కృష్ణ | 64,609 | 31,706 | 76,840 | 1,96,372 | 39% |
| గుంటూరు | 98,376 | 28,884 | 53,101 | 1,61,338 | 33% |
| ప్రకాశం | 18,035 | 11,207 | 18,136 | 1,20,146 | 15% |
| SPS నెల్లూరు | 11,400 | 5,082 | 5,297 | 1,09,643 | 5% |
| చిత్తూరు | 3,551 | 1,192 | 1,344 | 1,37,761 | 1% |
| YSR కడప | 7,332 | 5,965 | 2,424 | 17,348 | 14% |
| అనంతపురం | 6,140 | 3,290 | 1,073 | 54,941 | 2% |
| కర్నూలు | 28,662 | 17,496 | 16,758 | 43,022 | 39% |
| **మొత్తం** | **7,14020** | **2,72,679** | **4,14,795** | **16,00,483** | **26%** |

# ప్రస్తుత అధ్యయనం వివరాలు

## అధ్యయన ఉద్దేశం

కౌలు రైతుల పరిస్థితిని పరిశీలించటం, ముఖ్యంగా కౌలు రైతులకు సిసిఆర్ సి కార్డులను ఎంతమేరకు జారీ చేస్తున్నారు, ఆ కార్డులు పొందిన వారు రైతు భరోసా, పంట రుణాలు, పంట నష్టపరిహారం, పంట బీమాతో సహా వివిధ ప్రభుత్వ పధకాల నుండి ఎంత వరకు ప్రయోజనం పొందుతున్నారు అనే విషయాలను పరిశీలించటం ఈ అధ్యయనం ముఖ్య ఉద్దేశం. కొంత మంది కౌలు రైతులు సిసిఆర్ సి కార్డులు ఎందుకు పొందలేక పోతున్నారు, సిసిఆర్ సి కార్డులున్న వారు పొందవలసిన ప్రయోజనాలను ఎందుకు పొందలేకపోతున్నారో అర్ధం చేసుకోవటానికి కూడా ఈ అధ్యయనం ప్రయత్నించింది.

## అధ్యయన పద్ధతి - గ్రామస్థాయిలో ఇంటింటి సర్వే :

అధ్యయనానికి ఎంపిక చేసుకున్న ప్రతి గ్రామంలోను ప్రతి ఒక్క కౌలు రైతును గుర్తించటానికి, గ్రామంలోని అన్ని కుటుంబాల ఇంటింటి సర్వే చేయటం ఈ అధ్యయనంలో ముఖ్యమైన అంశం. దీని కోసం ఒక ప్రశ్న పత్రాన్ని తయారు చేసాము. సర్వే ద్వారా ఆ ప్రశ్నలన్నిటికీ జవాబులు సేకరించటానికి ప్రయత్నం జరిగింది. గ్రామస్థులు ఉజ్జాయింపుగా ఇచ్చిన అంచనాలు లేదా సిసిఆర్సీ కార్డులున్నవారి అధికారిక జాబితా లేదా ప్రభుత్వ శాఖల పంట సాగు రికార్డుల ఆధారంగా తెలిసిన సమాచారానికి మించి ప్రతి గ్రామంలోనూ కౌలు రైతులను గుర్తించటానికి ఈ అధ్యయనం ప్రయత్నించింది. మరొక మాటలో చెప్పాలంటే ఈ సర్వే గ్రామంలో కౌలు రైతుల గణనకు వీలు కల్పిస్తుంది.

ప్రశ్న పత్రం లోని ప్రశ్నలకు కౌలు రైతుల స్పందన/జవాబుల ద్వారా ఈ అధ్యయనం క్షేత్ర స్థాయి సమాచారం సంపాదించింది, వారిలో ఎంతమంది సిసి ఆర్ సి కార్డులు పొందారు, సిసి ఆర్సీ కార్డులు రాకపోవటానికి కారణాలు ఏమిటి, సిసిఆర్సీ కార్డులు అందిన వారు ఎటువంటి ప్రయోజనాలు పొందారు, వారిలో రుణగ్రస్తత ఏ స్థాయిలో వుంది, బ్యాంకు రుణాలు ఎంతవరకు అందుతున్నాయి, కౌలు రైతులు ఏ మేరకు నష్ట పరిహారం పొందుతున్నారు తదితర సమాచారం ఈ సర్వే ద్వారా లభిస్తుంది .

దీనికి అదనంగా గ్రామ సాధారణ సమాచారం, కౌలు రైతులు ఎదుర్కుంటున్న నిర్దిష్ట సమస్యలు, కౌలు రైతులపై ప్రభావం వేసే గ్రామంలో వున్న సామాజిక వ్యవస్థలు వంటివి తెలుసుకోవటానికి చిన్న గ్రూపు చర్చలు జరిగాయి. కౌలు రైతుల గుర్తింపు లో సమస్యలను అర్థం చేసుకోవటానికి ప్రతి గ్రామంలోను కొద్ది మంది భూ యజమానులను కూడా ఇంటర్వ్యూ చేసాము.

సర్వే ద్వారా గ్రామం గురించి సమాచారాన్ని వివరంగా సేకరించిన తర్వాత దానిని గ్రామ స్థాయి, రాష్ట్ర స్థాయిలో తీసుకున్న అధికారిక గణాంకాలతో కలిపి విశ్లేషించటం జరిగింది.

## రాష్ట్ర స్థాయిలో:

1. కౌలు రైతులలో ఎంత నిష్పత్తిలో సిసిఆర్ సి కార్డులను అందుకుంటున్నారు? ఈ విషయంలో జిల్లాల మధ్య తేడాలేమైనా ఉన్నాయా, సామాజిక వర్గాల ( ఒసి / బిసి/ ఎస్ సి/ ఎస్ టి / మైనారిటీ) పరంగా, కౌలు రైతుల భూ యాజమాన్యం ఆధారంగా తేడాలున్నాయా?
2. సిసిఆర్ సి కార్డులు అందని కౌలురైతులు వాటిని పొందకపోవటానికి ప్రధాన కారణాలు ఏమిటి ? వివిధ జిల్లాలు, సామాజిక వర్గాల ప్రకారం ఆ కారణాలలో తేడాలున్నాయా?
3. సిసిఆర్ సి కార్డులపై భూ యజమానులు సంతకం ఉండాల్సిన అవసరం ఎంతమేరకు ఆ కార్డులను పొందటానికి అడ్డంకిగా వుంది? కౌలు రైతులు సిసిఆర్ సి కార్డులను పొందటంలో కొంత మంది భూ యజమానులు సహకరించకపోవటానికి ప్రధాన కారణాలు ఏమిటి ? 2011 భూ అధీకృత

సాగు దారుల చట్టాన్నీ, ఆంధ్ర ప్రదేశ్ కౌలుదారీ చట్టం, 1956 రద్దునూ కౌలుదారులు, భూ యజమానులు ఎంతవరకు అర్థం చేసుకుంటున్నారు?

4. కౌలుదారు, భూ యజమాని మధ్య సంబంధం కేవలం స్వల్ప కాలికమేనా? ఎంతమంది కౌలుదారులు అదే భూమిని ఒకే యజమాని నుండి 5 ఏళ్లకంటే ఎక్కువగా కౌలుకు తీసుకుంటున్నారు?

5. కౌలు రైతులలో ఎంత నిష్పత్తి లో భూమి లేని వారున్నారు? ఎంతమంది భూమి లేని కౌలు రైతులకు రైతు భరోసా అందటం లేదు? అందుకు కారణాలు ఏమిటి?

6. 2019 చట్టం కింద ఇచ్చిన సిసిఆర్ సి కార్డుల పరిస్థితికి , 2011 చట్టం కింద ఇచ్చిన రుణ అర్హత కార్డుల (ఎల్ఈసి) పరిస్థితికి పోలికలు, తేడాలు ఏమిటి?

7. సిసి ఆర్ సి కార్డులను పొందిన వారిలో ఎంతమందికి రైతు భరోసా, పంట రుణాలు, పంట నష్ట పరిహారం, పంటల బీమా, మార్కెటింగ్ సౌకర్యాలు వంటి వివిధ ప్రయోజనాలు అందుతున్నాయి? సిసి ఆర్ సి కార్డు ఉన్నప్పటికీ అవి వారికి అందకపోతే కారణాలు ఏమిటి?

8. గ్రామ సచివాలయం, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ వాలంటీర్లు పంట సాగుదారుల హక్కుల చట్టం నిర్దేశించిన పాత్రలను ఎంత మేరకు నిర్వహిస్తున్నారు?

9. కౌలు రైతులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు ఏమిటి? కౌలు రైతులు కోరుకుంటున్న నిర్దిష్ట మార్పులు, పరిష్కారాలు ఏమిటి?

10. కౌలు రైతులలో రుణ గ్రస్తత పరిస్థితి ఏమిటి? వ్యవస్థాగత వ్యవసాయ రుణాలతో పోల్చినప్పుడు వారు అధిక వడ్డీకి తెచ్చే ప్రయివేటు అప్పులపై ఎంత వరకు ఆధారపడి వున్నారు?

*గ్రామ స్థాయి :*

1. గ్రామంలో ఎంతమంది కౌలు రైతులు, పాలు దారులు వున్నారు?

2. వారి సంఖ్యతో పోల్చినప్పుడు గ్రామంలో మంజూరు చేసిన సిసి ఆర్ సి కార్డుల సంఖ్య ఎంత?

3. గత మూడేళ్ళలో ఎంత మందికి సిసి ఆర్ సి కార్డులు అందాయి?

4. సిసి ఆర్ సి కార్డులను పొందటంలో ప్రధాన అడ్డంకులు ఏమిటి? ఈ కార్డులతో పోల్చినప్పుడు గతంలో ఎల్ ఇ సి కార్డులు పొందటం సులభంగా అనిపించిందా ?

5. గ్రామంలో కౌలు రైతుల పరిస్థితిని ప్రభావితం చేసే నిర్దిష్ట సామాజిక ఆర్థిక, అధికార వ్యవస్థలు, శక్తులు ఏమిటి? గ్రామంలో భూ యజమానులు, కౌలురైతుల కులపరమైన వివరాలు ఏమిటి?

6. గ్రామంలో ఏ పంటలు సాగు చేస్తున్నారు, కౌలు నిబంధనలు / షరతులు ఏమిటి?

7. అధ్యయనం చేసిన గ్రామంలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి? రైతు భరోసా, పంట రుణాలు, పంట నష్టపరిహారం, పంటల బీమా, మార్కెటింగ్ సౌకర్యాలు వంటి వివిధ మద్దతు పథకాలలో కౌలు రైతులను ఎంతవరకు భాగం చేస్తున్నారు?

**అధ్యయన పరిధి**

ఈ అధ్యయనం కోసం మొత్తం 3855 మంది కౌలు రైతుల వివరాలు సేకరించాం. వీరంతా ఆంధ్రప్రదేశ్ 9 జిల్లాల లోని 31 గ్రామ పంచాయతీ లకు చెందినవారు. గ్రామాలను ఎంచుకునేటప్పుడే జిల్లాలోని వివిధ ప్రాంతాలు, పంట విధానాలు, సామాజిక వర్గాలు ఈ అధ్యయన పరిధి లోకి వచ్చేలా జాగ్రత్త పడ్డాం.
ఉదాహరణకు పశ్చిమ గోదావరి జిల్లాను తీసుకుంటే మూడు రకాల పంట విధానాలను పరిశీలించేందుకు వీలుగా మేము మూడు వేరు వేరు మండలాలను తీసుకున్నాం. డెల్టాకు దగ్గరగా ఉన్న భీమవరం

మండలాన్ని, కాలువల ద్వారా వరి పండించే పెంటపాడు మండలాన్ని(తాడేపల్లిగూడెం ప్రాంతం), బోరుబావుల ద్వారా పెద్ద ఎత్తున అరటి, కూరగాయలు పండించే కొవ్వూరు మండలంలోని పెనకన మెట్ట గ్రామాన్ని తీసుకున్నాం. విశాఖపట్నం జిల్లా విషయానికి వస్తే మెట్ట ప్రాంతంలోని బుచ్చయ్యపేట మండలాన్ని, కౌలు రైతులు చాలా ఎక్కువగా ఉండే మాగాణి ప్రాంతమైన మునగపాక మండలాన్ని, ఆదివాసీ ప్రాంతమైన జి.మాడుగుల మండలాన్ని తీసుకున్నాం.

ప్రతి జిల్లాలో మేము తీసుకున్న కౌలు రైతుల సంఖ్య ఆ జిల్లాలోని కౌలు రైతుల సంఖ్యను ప్రతిఫలిస్తుందని భావించనక్కరలేదు. అయితే ఎంచుకున్న గ్రామాలలోని కౌలు రైతుల సంఖ్యను బట్టి ఒక ప్రాంతంలో మొత్తం కౌలు రైతుల సంఖ్య ఎంత ఎక్కువగా ఉందో సూచన ప్రాయంగా తెలుసుకోవచ్చు. ఉదాహరణకు అనంతపురం జిల్లాలోని 6 గ్రామ పంచాయితీ లలో సర్వే చేస్తే 504 మంది కౌలు రైతులు ఉన్నట్లు తేలింది. తూర్పు గోదావరి జిల్లాలోని 3 పంచాయితీలలో సర్వే చేస్తే 709 మంది కౌలు రైతులు ఉన్నట్లు తేలింది.

| జిల్లా | సర్వే చేసిన కౌలు రైతులు | గ్రామ పంచాయితీలు |
|---|---|---|
| **విశాఖ పట్నం** | 412 | 3 |
| **తూర్పు గోదావరి** | 709 | 3 |
| **పశ్చిమ గోదావరి** | 464 | 4 |
| **కృష్ణా** | 171 | 2 |
| **గుంటూర్** | 537 | 3 |
| **ప్రకాశం** | 203 | 2 |
| **కడప** | 611 | 5 |
| **అనంత పూర్** | 504 | 6 |
| **కర్నూల్** | 244 | 3 |
| **మొత్తం** | **3855** | **31** |

# అధ్యయనం నివేదిక – మొదటి భాగం

# పంట సాగుదార్ల హక్కు చట్టం ( *CCRA* ) అమలు తీరు, కౌలు రైతులకు రైతు భరోసా తదితర ప్రభుత్వ పథకాల లబ్ధి: రాష్ట్ర స్థాయి విశ్లేషణ

## ఎ. కౌలు వ్యవసాయం విస్తృతి

ఉభయ గోదావరి జిల్లాల లోను, కృష్ణా, గుంటూరు జిల్లాల లోను కౌలు వ్యవసాయం విస్తృతంగా జరుగుతుందనే విషయం అందరికీ తెలిసిందే. అయితే మిగతా జిల్లాలలోను కౌలు వ్యవసాయం పెద్ద ఎత్తునే జరుగుతోందని మా సర్వే ఫలితాలు తెలిపాయి.

***విశాఖపట్నం జిల్లా:*** మొత్తం జిల్లాలో 7,500 పంట సాగుదారు హక్కుల కార్డులు (CCRC - Crop Cultivator Rights Cards) మాత్రమే ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యం. కాని మేము సర్వే చేసిన రెండు ఆదివాసీయేతర మండలాలైన బుచ్చయ్యపేట, మునగపాక లలో కౌలు వ్యవసాయం పెద్ద ఎత్తునే జరుగుతున్నట్లు గుర్తించాం. బుచ్చయ్యపేట మండలంలోని బుచ్చయ్యపేట గ్రామంలో మొత్తం వ్యవసాయ కుటుంబాలు 800 ఉంటే అందులో 286 కౌలు రైతు కుటుంబాలే. మునగపాక మండలంలో మేము సర్వే చేసిన గ్రామం మూలపేట అనే కుగ్రామం. ఆ ఊరిలో మొత్తం 90 వ్యవసాయ కుటుంబాలు ఉంటే 56 కుటుంబాలు కౌలు రైతు కుటుంబాలే. విశాఖపట్నం జిల్లాలో ప్రభుత్వ అంచనాల ప్రకారం కేవలం 31,820 కౌలు రైతులు ఉన్నట్లు చూపినా, వాస్తవానికి మూడు రేట్లు ఎక్కువ ఉండవచ్చని మా అంచనా.

***అనంతపురం జిల్లా***: ఆరు వేరు వేరు మండలాల లోని 6 వేరు వేరు గ్రామాలలో సర్వే చేస్తే గ్రామానికి సగటున 84 కౌలు రైతు కుటుంబాలు ఉన్నట్లు వెల్లడైంది. మొత్తం అనంతపురం జిల్లాలో 1003 గ్రామాలున్నాయి కాబట్టి ఈ లెక్కన కౌలు రైతుల సంఖ్య 80,000 దాటినా ఆశ్చర్యం లేదు.

కాబట్టి రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ అంచనా (16 లక్షల మంది) కంటే చాలా ఎక్కువ మంది కౌలు రైతులు ఉన్నట్లు మన అధ్యయనంలో వెల్లడి అవుతోంది.

### స్వంత భూమి విస్తీర్ణాన్ని బట్టి కౌలుకు తీసుకుంటున్న వారి శాతం

భూమిని కౌలుకు తీసుకుంటున్న వారిలో అతి పెద్ద భాగం స్వంత భూమి లేని వారు లేదా 1 ఎకరం కంటే తక్కువ స్వంత భూమి ఉన్న వారు అని క్రింద పట్టిక తెలియ చేస్తున్నది. ఈ శ్రేణుల కౌలు రైతులు తమ జీవనోపాధి కోసం ప్రధానంగా కౌలు మీదనే ఆధార పడుతున్న వారీగా పరిగణించవచ్చు. సర్వే చేసిన గ్రామాలలో 79 శాతం కౌలు రైతులు ఏ శ్రేణి లోకి వస్తారు. వీరిలో 47 శాతం మంది భూమి లేని కౌలు రైతులు, అంటే వీరికి 5 సెంట్ల కంటే తక్కువ స్వంత భూమి మాత్రమే ఉంది . చిన్న రైతుల నుండి పెద్ద భూ ఖండాలను కౌలుకు తీసుకుంటున్న ఉదాహరణలేవీ ఈ సర్వే లో మా దృష్టికి రాలేదు

భూమి విస్తీర్ణాన్ని బట్టి కౌలు రైతుల విషయంలో జిల్లాల మధ్య కూడా గుర్తించదగిన వ్యత్యాసాలున్నాయి. ముఖ్యంగా పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాలలో చాలా ఎక్కువగా 55 శాతం నుండీ 73 శాతం వరకూ భూమి లేని కౌలు రైతులే ఉన్నారు. ఈ మూడు జిల్లాలలో భూమి లేని కౌలు రైతులను, 1 ఎకరం లోపు కౌలు రైతులను కలిపి చూస్తే , వారి సంఖ్య 90 శాతం పైనే ఉంటుంది. మిగిలిన జిల్లాలలో భూమి లేని కౌలు రైతుల సంఖ్య 28 నుండీ 47 శాతం వరకూ ఉంది. ఈ అన్ని జిల్లాలలో భూమి లేని కౌలు రైతులను, 1 ఎకరం లోపు కౌలు రైతులను కలిపి చూస్తే , వారి సంఖ్య 55 నుండీ 80 శాతం వరకూ ఉంటుంది.

| జిల్లా | భూమి లేని వారు | 0 - 1 ఎకరం | 1 - 2.5 ఎకరాలు | 2.5 - 5 ఎకరాలు | 5 ఎకరాల కంటే ఎక్కువ |
|---|---|---|---|---|---|
| అనంత పురం | 31% | 23% | 24% | 20% | 2% |
| తూర్పు గోదావరి | 55% | 40% | 2% | 2% | 0% |
| గుంటూర్ | 47% | 32% | 12% | 8% | 2% |
| కృష్ణా | 68% | 25% | 1% | 4% | 2% |
| కర్నూల్ | 48% | 23% | 12% | 13% | 4% |
| ప్రకాశం | 28% | 31% | 13% | 19% | 9% |
| విశాఖ పట్నం | 35% | 58% | 5% | 2% | 1% |
| పశ్చిమ గోదావరి | 73% | 25% | 1% | 1% | 0% |
| YSR కడప | 43% | 25% | 19% | 11% | 2% |
| ఆంధ్ర ప్రదేశ్ | 47% | 32% | 10% | 8% | 2% |


## బి. పంట సాగుదారు హక్కుల చట్టం, 2019 అమలు

రాష్ట్రంలోని కౌలు రైతులందరికీ పంట సాగుదారు హక్కుల కార్డులతో పాటు, రైతు భరోసా, వడ్డీ లేని పంట రుణాలు, పంట బీమా, విపత్తు నష్టపరిహారం, పంట కొనుగోలు వగైరా ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేస్తామన్న వాగ్దానంతో ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. మా సర్వే ప్రధాన ఉద్దేశాలలో ఒకటి కౌలు రైతులకు ప్రభుత్వం హామీ ఇచ్చిన పథకాలన్నీ అమలవుతున్నాయా లేదా అని చూడడమే.

## బి1. ఎంతమందికి కౌలు రైతు గుర్తింపు కార్డులు అందాయి?

మేము సర్వే చేసిన 3855 మంది కౌలు రైతులలో 2021 సంవత్సరం లో 364 మందికి మాత్రమే పంట సాగుదారు హక్కుల కార్డులు అంటే 9.4 శాతం మందికి మాత్రమే అందాయి. 2019 లో ఇది 6.1 శాతం అయితే, 2020 లో ఇది 8.1 శాతంగా ఉండింది. గత మూడేళ్ళలో కనీసం ఒక్కసారి పంట సాగుదారు హక్కుల కార్డులు పొందిన వారి సంఖ్య చూస్తే 442 మంది మాత్రమే ఉన్నారు. దీనితో పోల్చితే సర్వే చేసిన కౌలు రైతులలో ఈ చట్టం రాక ముందే అంటే 2019 లోను, దానికి ముందు ఇంతకన్నా ఎక్కువగా 17.7 శాతం మంది రుణ అర్హత గుర్తింపు కార్డులు (LEC) పొందినట్లు చెప్పారు.

| మీరు CCRCలేదాLEC కార్డు పొందారా | 2021లో CCRC | 2020 లో CCRC | 2019 లో CCRC | LEC 2019 లేదా ముందు |
|---|---|---|---|---|
| వచ్చింది | 364 | 306 | 228 | 639 |
| రాలేదు | 3491 | 3490 | 3484 | 2969 |
| నేను ఆ సంవత్సరంలో కౌలుకు చేయలేదు | - | 59 | 143 | 247 |
| మొత్తం ఆ సంవత్సరంలో కౌలు రైతులు | 3855 | 3794 | 3712 | 3608 |
| CCRC లేదా LEC పొందిన వారి శాతం | 9.4% | 8.1% | 6.1% | 17.7% |




పంట సాగుదారు హక్కుల కార్డులు జారీ చేయడానికి చాలా ప్రాధాన్యం ఇస్తున్నట్టు ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలతో పోల్చి చూస్తే వాస్తవంగా కార్డులు పొందిన వారి శాతం చాలా తక్కువనే చెప్పాలి. దానికి మా సర్వేలో తెలిసిన కారణాలు కింద పేర్కొన్నాం.

**పంట సాగుదారు హక్కుల కార్డుల జిల్లాలవారీ గణాంకాలు**

ఈ విషయంలో జిల్లాల మధ్య చాలా వ్యత్యాసం ఉన్నట్టు గమనించాం. సర్వే చేసిన కౌలు రైతులలో కార్డులు పొందిన వారి సంఖ్య తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కర్నూలు జిల్లాలలో ఎక్కువ ఉంది. అతి తక్కువ ఉన్నది కడప, విశాఖపట్నం, అనంతపురం, ప్రకాశం జిల్లాలలో.

| **జిల్లా** | **2021** | **2020** | **2019** | **LEC** |
|---|---|---|---|---|
| అనంతపూర్ | 9 | 0 | 14 | 244 |
| తూర్పు గోదావరి | 153 | 132 | 69 | 183 |
| గుంటూర్ | 28 | 20 | 11 | 16 |
| కృష్ణా | 16 | 14 | 12 | 11 |
| కర్నూల్ | 61 | 53 | 43 | 14 |
| ప్రకాశం | 6 | 4 | 1 | 2 |


| | | | | |
|---|---|---|---|---|
| విశాఖ పట్నం | 4 | 4 | 12 | 47 |
| పశ్చిమ గోదావరి | 86 | 79 | 66 | 116 |
| YSR కడప | 1 | 0 | 0 | 6 |
| మొత్తం | 364 | 306 | 228 | 639 |

***జిల్లాల వారీగా జారీ చేసిన CCRC కార్డులు***

పంట సాగు దారుల హక్కు కార్డులు జారీ చేయడంలో కూడా జిల్లాల వారీగా కూడా తీవ్ర వ్యత్యాసాలున్నాయి. జారీ చేసిన సిసిఆర్సి కార్డులలో అత్యధికంగా పిచ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కర్నూల్ జిల్లాలలో జారీ చేశారు. కడప , విశాఖపట్నం , అనంతపూర్, ప్రకాశం జిల్లాలలో అతి తక్కువగా సిసిఆర్సి కార్డులు ఇచ్చారు.


క్షేత్ర స్థాయి పరిశీలనలు కూడా పరిగణనలో పెట్టుకుంటే , ఇతర జిల్లాలతో పోల్చినప్పుడు , తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ,జిల్లాలు సిసిఆర్సి కార్డులు జారీ చేయడంలో మెరుగ్గా ఉన్నాయి. నిజానికి ఈ జిల్లాలలో సర్వే చేసిన వారిలో ప్రతి అయిదుగురిలో ఒకరికి మాత్రమే సిసిఆర్సి కార్డులు అందాయన్నది కూడా వాస్తవం. రాయలసీమ ప్రాంతంలో కర్నూల్ జిల్లాలో ఎక్కువ సిసిఆర్సి కార్డులు ఇచ్చినప్పటికీ, ఆ జిల్లాలో సర్వే చేసిన గ్రామాల సంఖ్య , రైతుల సంఖ్య తక్కువే అన్నది దృష్టిలో ఉంచుకోవాలి. సర్వే చేసిన ఒక్క గ్రామంలోనూ , మొత్తం సాధారణ పరిస్థితికి భిన్నంగా , కొంత ఎక్కువ కార్డులు ఇచ్చినట్లు కనిపించింది.

| జిల్లా | 2021లో CCRC కార్డ్ పొందిన వారు | సర్వే చేసిన కౌలు రైతులు | కార్డు పొందిన వారి శాతం |
|---|---|---|---|
| **విశాఖ పట్నం** | 4 | 412 | 1% |
| **తూర్పు గోదావరి** | 153 | 709 | 22% |
| **పశ్చిమ గోదావరి** | 86 | 464 | 19% |
| **కృష్ణా** | 16 | 171 | 9% |
| **గుంటూర్** | 28 | 537 | 5% |
| **ప్రకాశం** | 6 | 203 | 3% |
| **YSR కడప** | 1 | 611 | 0% |
| **అనంతపూర్** | 9 | 504 | 2% |
| **కర్నూల్** | 61 | 244 | 25% |
| **మొత్తం** | 364 | 3855 | |




***సామాజిక తరగతుల వారీగా సిసిఆర్‌సి కార్డుల పొందిన వారిలో వ్యత్యాసాలు***

సామాజిక తరగతుల వారీగా ( ఎస్‌సి ,ఎస్‌టి, బిసి ,ఓసి ,మైనారిటీ ) సిసిఆర్‌సి కార్డులు పొందడంలో కూడా వ్యత్యాసాలు కనపడుతున్నాయి. సర్వే చేసిన గ్రామాలలో సర్వే చేసిన వారిలో ఇతర కులాలకు చెందిన్ వారు 29 శాతం కాదా, వీరిలో సిసిఆర్‌సి కార్డులు పొందిన వారు 41 శాతం. సర్వే చేసిన వెనుకబడిన వర్గాలకు (బిసి ) చెందిన వారు 40 శాతం కాగా , వారిలో 28 శాతం మండికే సిసిఆర్‌సి కార్డులు అందాయి.




**సామాజిక తరగతుల వారీగా CCRC కార్డులు పొందినా వారి శాతం**

## బి2. పంట సాగుదారు హక్కుల కార్డులు పొందలేకపోవడానికి కారణాలు


మా సర్వే పరిశీలించిన అంశాలలో ఇదొక ప్రధానమైన అంశం. కొలు రైతులందరికీ CCRC కార్డులు రాకపోవడానికి నాలుగు ప్రధాన కారణాలు కనిపించాయి.

1. **అవగాహన లేకపోవడం:** అవగాహన లేని వాళ్ళలో కొందరికి అసలు అటువంటి కార్డులు ఇస్తారనే తెలియదు, తెలిసిన వాళ్లకు వాటి కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియదు. CCRC కార్డు, పంట సాగుదారుల హక్కుల కార్డు లాంటి పదాలతో పరిచయం ఉండకపోవచ్చన్న ఉద్దేశంతో మేము కౌలు రైతు కార్డులు, కౌలు రైతు సర్టిఫికేట్ లాంటి వారికి పరిచితమైన పదాలనే ఉపయోగించాం. అయినా కొన్ని జిల్లాలలో అత్యధిక శాతం మందికి ఈ కార్డుల గురించి ఎటువంటి అవగాహనా లేదు.

2. **యజమాని అనంగీకారం:** చాలా ఎక్కువ మందికి కార్డులు రాకపోవడానికి ముఖ్య కారణం యజమాని చేత సంతకం పెట్టించలేకపోవడం. కౌలు రైతు అడిగినా సంతకం పెట్టని యజమానులు కొందరైతే, కార్డులు కావాలనుకుంటే వచ్చే ఏడాది భూమి కౌలుకు ఇవ్వబోమని చెప్పిన యజమానులు కొందరైతే, యజమాని ఎట్టి పరిస్థితుల్లోను సంతకం పెట్టడానికి ఒప్పుకోడని పరోక్షంగా తెలియజేసినవాళ్ళు కొందరైతే, సంతకం పెట్టడానికి యజమాని అందుబాటులో లేరని చెప్పిన వాళ్ళు మరికొందరు.

3. **నిరుపయోగం కాబట్టి దరఖాస్తు చేసుకోలేదు:** ఈ కార్డుల వలన ఉపయోగం లేదని భావించి దరఖాస్తే పెట్టుకోని వాళ్ళు కూడా కొద్దిమంది ఉన్నారు. గతంలో కార్డు తీసుకున్నప్పటికీ ఎటువంటి ప్రయోజనం పొందలేదు కాబట్టి ఆ తర్వాత పెట్టుకోలేదని కొందరు చెపితే లబ్ధి పొందని ఇతరులను చూసి దరఖాస్తు చేయలేదని మరికొందరు చెప్పారు.

4. **దరఖాస్తు చేసినా కార్డు రాలేదు:** యజమాని సంతకం సంపాదించి దరఖాస్తు చేసుకున్న వారిలో కూడా చెప్పుకోదగ్గ సంఖ్యలో కార్డులు రాని వారు ఉన్నారు. అయితే కార్డు రాకపోవడానికి కారణమేమిటో వారు చెప్పలేకపోయారు. అధికారుల నిర్లక్ష్యం కావొచ్చు లేదా వివక్ష కావొచ్చునేది వారి అభిప్రాయం.




**సర్వే సారాంశం :**

రాష్ట్ర స్థాయిలో చూస్తే 2021 సంవత్సరంలో కార్డులు పొందని వారిలో 45 శాతం మంది అవగాహన లేక దరఖాస్తులు పెట్టుకోలేదని మా సర్వేలో తేలింది. 43 శాతం మంది యజమాని ఒప్పుకోకపోవడం వల్ల దరఖాస్తు చేసుకోలేకపోయామని చెపితే 7 శాతం మంది ఉపయోగం లేదని దరఖాస్తు చేసుకోలేదని చెప్పారు. ఇకపోతే దరఖాస్తు చేసినా కార్డులు రాలేదని చెప్పిన వాళ్ళు 5 శాతం మంది.

***సిసిఆర్సి కార్డులు పొందలేక పోవడానికి కారణాలలో ప్రాంతాలవారీగా వ్యత్యాసాలున్నాయి***


కౌలు రైతులు సిసిఆర్సి కార్డులు పొందలేక పోవడానికి కారణాలలో వివిధ జిల్లాల మధ్య తీవ్ర వ్యత్యాసాలున్నాయి. కొన్ని జిల్లాలలో, ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా , గుంటూర్ జిల్లాలలో సిసిఆర్సి చట్టం గురించి అవగాహన ఎక్కువగానే ఉంది. కౌలు రైతులు కార్డు తీసుకోవడానికి భూమి యజమానులు సంతకం పెట్టక పోవడమే ఈ జిల్లాలలో అతి పెద్ద కారణంగా ఉంది. మిగిలిన జిల్లాలలో ముఖ్యంగా రాయలసీమ , ఉత్తరాంధ్ర జిల్లాలలో అసలు ఈ చట్టం గురించి అవగాహనే చాలా తక్కువగా ఉంది.

ఈ వ్యత్యాసాన్ని బట్టి మొత్తం సర్వే చేసిన జిల్లాలను రెండు గ్రూప్ లుగా వర్గీకరించవచ్చు . మొదటి గ్రూప్ లో 1, తూర్పు గోదావరి 2. పశ్చిమ గోదావరి 3. కృష్ణా 4. గుంటూర్ వస్తాయి.
రెండవ గ్రూప్ లో 1. విశాఖ పట్నం 2. ప్రకాశం 3. కడప 4. అనంతపూర్ జిల్లాలు వస్తాయి. ఈ రెండు గ్రూప్స్ లో సర్వే లో పాల్గొన్న రైతులు చెప్పిన కారణాలు మనకు స్పష్టంగా విషయాన్ని వివరిస్తాయి.

| CCRC కార్డు పొందక పోవడానికి కారణాలు | **నిర్దిష్ట కారణాలు చెప్పిన కౌలు రైతుల శాతం** | |
|---|---|---|
| | **జిల్లాల గ్రూప్ 1** (తూర్పు గోదావరి , పశ్చిమ గోదావరి , కృష్ణా, గుంటూర్ ) | **జిల్లాల గ్రూప్ 2** (విశాక పట్నం , ప్రకాశం , కడప , అనంతపూర్ , కర్నూల్ ) |
| 1- అవగాహన లేకపోవడం | 19% | 67% |
| 2- భూ యజమాని ఆమోదించక పోవడం | 69% | 21% |
| 3- ఉపయోగం లేదని దరఖాస్తు చేయలేదు | 6% | 9% |
| 4 – దరఖాస్తు చేసినా కార్డు రాలేదు | 6% | 4% |


**District Group 1: Reasons for not Receiving CCRC**

(East Godavari, West Godavari, Krishna, Guntur)




**District Group 2: Reasons for not Receiving CCRC**

(Visakhapatnam, Prakasam, Kadapa, Anantapur, Kurnool)




**రెండు జిల్లా గ్రూప్ లలో కారణాల మధ్య వ్యత్యాసాలను ఎలా అర్థం చేసుకోవాలి ?**

సిసిఆర్సి చట్టం గురించి ఎక్కువ అవగాహన ఉన్న జిల్లాల గ్రూప్ 1 అనుభవాన్ని విశ్లేషిస్తే , కౌలు రైతులు కౌలు రైతు గుర్తింపు కార్డు పొందడానికి అవసరమైన ప్రయత్నాలు సీరియస్ గా చేశారు కానీ, భూముల యజమానులు , తమ ఆమోదాన్ని తెలుపుతూ సంతకం పెట్టడానికి నిరాకరిస్తున్నారు అని అర్థం అవుతుంది. అదే ఈ చట్టం అమలుకు అతి పెద్ద అడ్డంకిగా ఉందని కూడా అర్థం అవుతుంది. మా క్షేత్ర స్థాయి అధ్యయన , అనుభవం నుండి మేము చెప్పదలుచుకున్నది కూడా , మిగిలిన జిల్లాలతో కూడిన గ్రూప్ 2 లో కూడా ఒక వేళ చట్టంపై అవగాహన కల్పించినా ,అక్కడ కూడా కౌలు రైతులు గుర్తింపు కార్డు పొందడానికి వీలుగా భూమి యజమానులు సంతకం పెట్టడానికి నిరాకరిస్తారనే. కాబట్టి మొత్తంగా ఈ చట్టం అమలులో " సిసిఆర్సి కార్డు ఇవ్వడానికి భూమి యజమాని ఆమోదం తెలియ చేయడం" అనే అంశమే అతి పెద్ద అడ్డంకి అని అర్థం చేసుకోవాలి.

ఈ చట్టం గురించి కౌలు రైతులలో అవగాహన లేక పోవడానికి ప్రధాన కారణం –స్థానిక పరిపాలనా సంస్థలు దీనిపై తగిన దృష్టి కేంద్రీకరించి ప్రచారం చేయకపోవడమే అని మా అధ్యయనంలో అర్థమైంది. స్థానిక అధికారులు రైతులలో భయాలు పోగొట్టడానికి , కౌలు రైతులతో దరఖాస్తు చేయించడానికి పెద్దగా ప్రయత్నాలు చేయలేదు. గ్రూప్ 1 జిల్లాలలో ఎక్కడైతే రైతులలో చట్టం గురించి అవగాహన ఎక్కువగా ఉందో, అక్కడ స్థానికంగా అధికారులు , ఈ చట్టం పై అవగాహన కల్పించడానికి చేసిన ప్రయత్నాలు కనిపించాయి. దీని సారాంశం స్పష్టమే. ప్రభుత్వం, దాని శాఖలు సీరియస్ గా చట్టం అమలుకు పూనుకోకపోతే, ఏ చట్టమైనా ఇలాగే అమలు కాకుండా మిగిలి పోతుంది.

గ్రూప్ 1 లో ఉన్న 4 జిల్లాలను ( తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి , కృష్ణా ,గుంటూర్ ) కౌలు విస్తృతి పరం గా ముఖ్యమైన జిల్లాలుగా పరిగణించి, అక్కడ ఎక్కువ కేంద్రీకరించి ప్రచారం చేసింది . చట్టం గురించి ప్రభుత్వ శాఖలు కూడా ప్రచారం చేశాయి. మా అధ్యయనంలో పరిశీలించిది ఏమంటే , 2019 కి ముందు , 2011 భూ అఃడీకృత సాగు దారుల చట్టం విషయంలో కూడా జరిగింది. అప్పుడు కూడా ఇదే విధంగా , కౌలు రైతులకు ఎక్కువగాఋణ అర్హత కార్డులు ఇచ్చారు.

ప్రభుత్వ ఇలా ప్రాధాన్యత ఇవ్వడం అనేది, సిసిఆర్సి కార్డుల జారీ లక్ష్యాలను నిర్దేశించుకోవడంలో కూడా కనపడుతుంది. అతి తక్కువ సంఖ్యలో కార్డుల జారీ లక్ష్యాలను నిర్దిషించుకున్న జిల్లాలలో ఆయా శాఖలు కూడా అతి తక్కువ దృష్టి దీనిపై పెడుతున్నాయి. స్థానిక పరిపానా వ్యవస్థలు ఈ చట్టం అమలు విషయంలో నిస్తేజంగా మారడానికి, కౌలు రైతుకు గుర్తింపు కార్డు జారీ చేయడానికి భూ యాజమానుల వ్యతిరేకతే ప్రధాన కారణంగా పని చేస్తున్నది.

**భూ యజమాని సంతకం అడ్డంకి :**
కౌలు రైతులు CCRC అందుకోకపోవడానికి యజమాని సమ్మతి మరియు సంతకం లేకపోవడమే ప్రధాన కారణమని సర్వే ఆధారాలతో పాటు, జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఫోకస్ గ్రూప్ చర్చలు మరియు పరస్పర చర్చలు తెలియ చేస్తున్నాయి .యజమాని సంతకం పొందడం ఒక అధిగమించలేని అడ్డంకిగా మారింది. అధిక సంఖ్యలో కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు ఎక్కువ సంఖ్యలో జారీ అయిన కొన్ని గ్రామాల్లో, భూమి యజమాని సంతకం లేకపోయినా కౌలు రైతు కున్న పరపతి ,సత్సంభంధాలతో అధికారులు అనేక కార్డులు జారీ చేసినట్లు బహిరంగంగా అంగీకరించారు. CCRC కి అంగీకరించాలని యజమానిని కౌలు రైతు పట్టుబట్టినట్లయితే, అతను లేదా ఆమెకు కౌలు కోసం భవిష్యత్తులో భూమిని ఇవ్వబోమని యజమానులు స్పష్టం చేసినట్లు చాలా మంది కౌలు రైతులు చెప్పారు.

భూమి యజమాని సంతకం అవసరం లేకుండానే కౌలు రైతులకు ఋణ అర్హత కార్డులుజారీ (ఎల్ఇసిలు ) ఫీల్డ్ వెరిఫికేషన్ మరియు .భూ అధీకృత సాగు దారుల చట్టం అనుమతి నిచ్చింది 2011 చేసేందుకు "కౌలు" గ్రామసభ ద్వారా వాస్తవాన్ని నిర్ధారించే అధికారం స్థానిక రెవెన్యూ అధికారులకు ఉందిభూమి . . యజమాని నుండి అభ్యంతరం లేకుంటే అవ్యక్త సమ్మతిగా అది పరిగణించబడుతుంది
మా అధ్యయనంలో 2019 లో 17.1% కౌలు రైతులు 2011 చట్టం ప్రకారం LEC పొందారు. అయితే కేవలం 9.6% మాత్రమే CCRC ని పొందారు అని తేలింది దీనిని బట్టి .CCRC కోసం యజమాని సంతకం యొక్క అవసరం పెద్ద అడ్డంకిగా కనిపిస్తున్నది .

ఇది రాష్ట్ర స్థాయిలోని వాస్తవ గణాంకాల ద్వారా కూడా నిరూపితమయ్యింది సంవత్సరానికి మే 2019 జూలై- లో జారీ చేయబడిన LECల సంఖ్య కాగా 7,14,000, మొత్తం 2020-21 సంవత్సరంలో జారీ చేయబడిన CCRCల సంఖ్య 4,16,000 మాత్రమే.

**భూ యజమానుల అభిప్రాయాలు :**
మేము భూ యజమానులను ఇంటర్వ్యూ చేసినప్పుడు, చాలా మంది భూ యజమానులు భూమిని లీజుకు ఇచ్చినట్లు ధృవీకరించే పత్రం లేదా కాగితంపై సంతకం చేయడానికి తాము సిద్ధంగా లేమని స్పష్టం చేశారు .
దీనికి రెండు కారణాలు చెప్పారు :
(ఏ) వారి సంతకం భూమిపై వారి యాజమాన్య హక్కులను ప్రభావితం చేసే ప్రమాదం ఉంది భూమిపై .
హక్కులు కోరుతూ కౌలుదారులు కోర్టులలో వ్యాజ్యాలు వేయవచ్చు
(బి) కౌలుదారులకుCCRC కార్డు పొందడానికి అనుమతిస్తే, కౌలుదారు బ్యాంకు రుణం తీసుకుంటే, అతని భూమి సాగులో పాలు పంచుకున్నందున తిరిగి చెల్లింపు భారం యజమానిపై పడవచ్చు.

చట్టపరమైన నిబంధనలను ఎత్తి చూపినా సరే, సాధారణంగా భూమి యజమాని యొక్క ఆలోచనా ధోరణిని అవి మార్చడం లేదు .CCRC చట్టం స్పష్టంగా చెప్పింది ఏమిటంటే,సిసిఆర్సి కార్డు జారీ చేయడం భూ " యాజమాన్య హక్కులను ప్రభావితం చేయదు లేదా ఋణ బకాయిల కోసం యజమానులను ఒత్తిడి చేయడానికి బ్యాంకర్లను అనుమతించదు. చాలా మంది భూ యజమానులకు .అని స్పష్టంగా పేర్కొన్నది 1956 A.P. కౌలు చట్టం రద్దు చేయబడినట్లు కూడా చాలా మంది భూయజమానులకు తెలియదు, వారు ఇప్పటికీ దానిని ప్రమాదంగా భావిస్తున్నారు. .

కొత్త చట్టం ద్వారా యజమాని యొక్క హక్కులకు రక్షణ కల్పించబడినప్పటికీ, యజమానులు తమ సంతకాన్ని పెట్టడానికి సిద్ధంగా లేరని స్పష్టంగా తెలుస్తుంది. యజమానులతో ప్రమేయం లేకుండా, వారి సంతకాలు అవసరం లేకుండా కౌలు రైతులకు లబ్ధి చేకూర్చాలంటే ప్రభుత్వం చేయవచ్చు అనేది కొందరు భూ యజమానుల అభిప్రాయం.

కౌలుదారుకు CCRC కార్డు జారీ చేయడానికి భూమి యజమానులు ఇష్టపడకపోవడానికి మరొక ప్రధాన కారణం ఏమిటంటే, చాలా మంది యజమానులు వడ్డీ లేని పంట రుణాలు, విపత్తు పరిహారం, పంట బీమా చెల్లింపులు మరియు అప్పుడప్పుడు రుణమాఫీ ప్రయోజనం వంటి ముఖ్యమైన ప్రయోజనాలను వారి భూమి టైటిల్ ఆధారంగా పొందుతున్నారు .

తమ కళ్ల ముందున్న కౌలు రైతుల పరిస్థితి దారుణంగా ఉన్నప్పటికీ, భూమి యజమానులు ప్రభుత్వం అందించే ఈ ప్రయోజనాలను వదులుకోవడానికి సిద్ధంగా లేరుపంట సాగు ఆధారంగా ఎలాంటి పంట . .రుణాలు తీసుకునేందుకు కౌలుదారులను అనుమతించబోమని చాలా మంది యజమానులు పేర్కొన్నారు

**గ్రామ సచివాలయం మరియు స్థానిక అధికారుల పాత్ర :**

భూమి యజమాని మరియు కౌలు రైతు మధ్య ఒప్పందాన్ని సులభతరం చేయడంలో గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ వాలంటీర్లు మరియు గ్రామ సచివాలయం పోషించాల్సిన పాత్ర యొక్క ప్రాముఖ్యతను CCRC చట్టం మరియు నిబంధనలు పేర్కొంటున్నాయిఅందువల్ల ., సర్వేలో ప్రతి కౌలు రైతుకు గ్రామ అధికారుల నుండి ఎలాంటి సహాయం లేదా సౌకర్యాలు అందాయి అని అడిగాము .

3855 మంది కౌలు రైతుల్లో 86.5 శాతం మంది కౌలుదారులకు గ్రామ అధికారుల నుండి ఎటువంటి సహాయం అందలేదు. మా క్షేత్ర స్థాయి పరిశీలనలో , అత్యధిక సంఖ్యలో VROలు గ్రామంలో ప్రభావవంత వ్యక్తులైన భూ యజమానులతో ఈ అసౌకర్య పరస్పర చర్చలలో పాల్గొనడానికి ఇష్టపడడం లేదని స్పష్టంగా అర్థమైందిగ్రామ వాలంటీర్ల విషయానికొస్తే ., వారి బలహీన స్థాయిని బట్టి భూమి యజమానులను ఒప్పించే ప్రయత్నం కూడా చేయలేరు.

| భూమి యజమానిని ఒప్పించడానికి గ్రామ అధికారుల పాత్ర | కౌలు రైతుల సంఖ్య | % |
|---|---|---|
| లేదు – అసలు సహకారం అందించలేదు | 3,522 | 86.5% |
| ప్రయత్నం చేశారు కానీ భూమి యజమాని అంగీకరించలేదు | 389 | 9.6% |
| అవును.,, సంతకం చేయడానికి భూమి యజమానిని ఒప్పించారు | 150 | 3.7% |
| సహకరించకపోగా, సంతకం చేయవద్దని భూమి యజమానికి చెప్పారు | 12 | 0.3% |
| *మొత్తం* | 3,855 | |

## సి. కౌలు రైతులకు రైతుభరోసా, పంటరుణాలు, విపత్తు పరిహారం, ఇతర ప్రయోజనాలు

అన్ని ప్రభుత్వ పథకాలు మరియు ఆసరా వ్యవస్థల్లో కౌలు రైతులను చేర్చేలా చూస్తామని ప్రస్తుత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మరియు మునుపటి టిడిపి ప్రభుత్వం స్పష్టమైన వాగ్దానం చేశాయి అంటే కౌలు . వడ్డీ పంట రుణాలు -రైతులకు సున్నా, పంట బీమా, విపత్తు పరిహారం, రైతు భరోసా వంటి నగదు మద్దతు పథకాలు, పంట సేకరణ మొదలైన వాటిని పొందగలగాలిఅదనంగా ., పంట సాగుదారుల హక్కుల చట్టం, ఈ ప్రయోజనాలను 2019CCRC కార్డు పొందిన ప్రతి కౌలు రైతుకు హక్కుగా ప్రకటించింది.

**సి 1 .CCRC కార్డు పొందిన వారు అందుకున్న ప్రయోజనాలు :**

CCRC లేదా LEC (మునుపటి పాలనలోజారీ చేయడం (, కౌలుదారుని సాగుదారుగా గుర్తించడం, వారికి పథకాలలో చేర్చడానికి అర్హత కల్పించడం అనేది మొదటి ముఖ్యమైన దశ .
మేము సర్వే చేసిన గ్రామాలలో మొత్తం కౌలు రైతులలో %9.6మాత్రమే CCRC పొందారు . CCRC ని పొందగలిగిన వారిలో కూడా, కొంతమంది మాత్రమే వివిధ పథకాలు మరియు సహాయక వ్యవస్థలలో చేర్చబడ్డారు .విశేషమేమిటంటే, CCRC ని పొందడంలో విజయం సాధించిన %59మంది కౌలుదారులు కార్డు

నుండి ఏ ఒక్క ప్రయోజనాన్నీ పొందలేదు వారి పంట సేకరణ వారి పేరు మీద చేయడానికి కూడా కూడా -
.ఆ కార్డు ఉపయోగపడలేదు

| **సిసిఆర్‌సి కార్డు వల్ల పొందిన లాభాలు** | **2021 లో ఏమీ లాభం జరగలేదు** | సిసిఆర్‌సి పొందిన వారిలో శాతం |
|---|---|---|
| **ఏమీ లాభం జరగలేదు** | **215** | **59%** |
| కౌలు భూమి పై పంట రుణం అందింది | 12 | 3% |
| కౌలు రైతుపై గ్రూప్ లోన్ అందింది | 19 | 5% |
| కౌలు భూమిపై రైతు భరోసా అందింది | 63 | 17% |
| కౌలు భూమిపై బీమా పరిహారం అందింది | 4 | 1% |
| పంట నష్ట పరిహారం అందింది | 4 | 1% |
| పంట మార్కెటింగ్ కు ఉపయోగపడింది | 37 | 10% |
| ఇతర లాభాలు జరిగాయి | 18 | 5% |
| *CCRCపొందిన మొత్తం రైతులు* | *364* | *100%* |

**సి 2. భూమిలేని కౌలుదారులకు రైతు భరోసా :**
A.P. ప్రభుత్వ రైతు భరోసా పథకంలో స్వాగతించే అంశం ఏమిటంటే, ఇది కేంద్రం ప్రభుత్వపు PM-KISAN మరియు తెలంగాణ రైతు బంధు వంటి రైతులకు సంబంధించిన కొన్ని ఇతర నగదు బదిలీ పథకాల లాగా కాకుండా భూమిలేని కౌలు రైతులకు కూడా వర్తింపజేయడంఅయితే ., CCRC పొందిన మంది 210 భూమిలేని కౌలుదారులలో, కేవలం 63 మంది మాత్రమే రైతు భరోసా పొందారని అధ్యయనం తెలిపింది. అంటే భూమి లేని కౌలు రైతులలో 11.5% మంది మాత్రమే CCRC కార్డులు పొందుతున్నారు, కేవలం 3% మంది మాత్రమే రైతు భరోసా పొందుతున్నారు.

BC, SC, ST మరియు మైనారిటీ వర్గాలకు చెందిన భూమిలేని కౌలుదారులు మాత్రమే రైతు భరోసాకు అర్హులు .CCRC పొందినా రైతు భరోసా పొందని భూమిలేని కౌలుదారులలో సగం మంది OC కౌలు రైతులు. ముఖ్యంగా కోస్తా జిల్లాల్లో కాపు మరియు యాదవ వర్గానికి చెందిన, భూమిలేని వారు గణనీయమైన సంఖ్యలో ఉన్నారుఈ పథకం రూపకల్పన లో రైతు భరోసా పథకం నుండి తమను తప్పించడం పట్ల ఈ రైతులు . తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .

| **భూమి లేని కౌలు రైతులకు లబ్ధి** | **సంఖ్య** | **భూమి లేని కౌలు రైతుల శాతం** |
|---|---|---|
| మొత్తం భూమి లేని కౌలు రైతులు | 1828 | 100% |
| సిసిఆర్‌సి అందని కౌలు రైతులు | 1618 | 88.5% |
| సిసిఆర్‌సి అందిన కౌలు రైతులు | 210 | 11.5% |
| భూమి లేని కౌలు రైతులకు రైతు భరోసా | 63 | 3% |

## సి 3 . రుణభారం మరియు అందని బ్యాంకు రుణాలు :

కౌలు రైతులను అప్పుల ఊబిలోకి నెట్టి ఆత్మహత్యలకు పాల్పడడానికి ప్రధాన కారణాల్లో ఒకటి బ్యాంకు రుణాలు అందుబాటులో లేకపోవడంపై పట్టికలో చూసినట్లుగా ., సర్వే చేయబడిన మొత్తం మంది 3855 కౌలు రైతులలో, కేవలం 12 మంది మాత్రమే వారి CCRC ఆధారంగా వ్యక్తిగత పంట రుణాలను పొందారు. అంటే కేవలం 0.3% మాత్రమే. అయితే 19 మంది 6% వడ్డీతో రైతు మిత్ర గ్రూప్ ల ద్వారా గ్రూప్ లోన్లు పొందారు. ఆ మేరకు ప్రయివేటు రుణాలకు చెల్లించే అధిక వడ్డీ భారం నుండి కొంత బయట పడ్డారుచాలా . మంది కౌలు రైతులు, ముఖ్యంగా తూర్పుగోదావరి మరియు పశ్చిమ గోదావరి జిల్లాల్లో రైతు మిత్ర గ్రూప్‌లు మునుపటి సంవత్సరాలలో తమ గ్రామాల్లో చాలా చురుకుగా ఉండేవని, అయితే గత సంవత్సరాలలో 3 బ్యాంకుల ప్రోత్సాహం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. .

మా అధ్యయనంలో కౌలు రైతులకు బ్యాంకు రుణాల అందుబాటు , సాగు కోసం తీసుకుంటున్న ప్రైవేటు రుణాల వివరాలు కూడా ఉన్నాయి 82 .శాతం మంది కౌలు రైతులు బ్యాంకుల నుండి ఎలాంటి వ్యవసాయ రుణాలను పొందలేకపోయారు మరోవైపు సగటున ఒక్కో కౌలు రైతు పంటల సాగు కోసం ప్రతి ఏటా . రూ1.,20, 2.సగటు వడ్డీ రేటు నెలకు రూ .ప్రైవేటు రుణం తీసుకుంటున్నారు 895లేదా రూ3., (మొత్తం %50 అనేక సందర్భాల్లో వడ్డీ .( 36శాతం 24శాతం లేదాకంటే ఎక్కువగా కూడా ఉంటుంది.

## సి 4 . విపత్తు పరిహారం :

గత సంవత్సరాలలో కనీసం ఒక్కసారైనా పంట నష్టం వాటిల్లిందని చాలా మంది 3 రైతులు తెలిపారు . గురు కౌలు రైతులు మాత్రమే తమకు విపత్తు పరిహారం 4 మందిలో కేవలం 3855 అయితే సర్వే చేసిన .కౌలు రైతుల్లో అధిక రుణభారం మరియు బాధలకు ఇదొక ప్రధాన కారణం . అందినట్లు చెప్పారు.

## డి. ముగింపు

అధ్యయన నివేదిక పార్ట్ I లో డాక్యుమెంట్ చేయబడిన ఫలితాలు జిల్లాల వారీగా వైవిధ్యాలతో సహా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం ఫలితాలపై దృష్టి సారించాయి. గ్రామ స్థాయి అధ్యయనాలు కౌలు రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు మరియు సమస్యలపై వెలుగునిస్తాయి, ఇది అధ్యయనం యొక్క పార్ట్ II లో తీసుకు వస్తాము.

కౌలు రైతులకు న్యాయం చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ, కౌలు రైతులందరికీ గుర్తింపు మరియు అన్ని ప్రయోజనాలు అందేలా చూడటంపై ప్రధాన దృష్టి సారించినప్పటికీ, ఈ నివేదికలోని వాస్తవిక చిత్రం క్షేత్ర స్థాయిలో దుర్భరంగా ఉందని తేలింది9 కౌలు రైతులలో ..6% మాత్రమే CCRC రూపంలో గుర్తింపు పొందారు మరియు ఈ తక్కువ సంఖ్యలో CCRC హోల్డర్లలో కూడా కొద్దిమంది మాత్రమే ప్రయోజనాలను పొందుతున్నారు.

విపత్తు అంచున కౌలు రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారువ్యవసాయం ద్వారా సరైన జీవనోపాధి . పొందడంలో, యజమాని- సాగుదారులు కూడా పెద్ద సవాలును ఎదుర్కొంటున్న తరుణంలో, కౌలుదారుల స్థితి మరింత అధ్వాన్నంగా ఉంది.

సర్వే చేయబడిన గ్రామాల్లో, కౌలు రైతులు ఎలాంటి ఆసరా దొరకక నిరాసక్తంగా ఉన్నారు. మరియు ఇన్‌పుట్ డీలర్ లు లేదా ప్రైవేట్ రుణాల వ్యాపారులు, భూ యజమానులతో బేరసారాలు చేసే సామర్థ్యం వీరికి కనపడడం లేదు . విపత్తులలో భారీ పంట నష్టాలు పొందుతున్నారు . తమ పేరుపై పంటను విక్రయించే స్వేచ్ఛకూడా వారికి లేదు. లాభదాయకమైన ధర లేదా . MSP, మరియు రైతు భరోసా ప్రయోజనాన్ని కూడా కౌలు రైతులు పొందడం లేదు.

**కౌలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉందని భావించినా, అమలు విషయంలో విధానపరమైన పెనుమార్పులు అవసరం.**

1. పంట సాగుదారుల హక్కుల చట్టం, 2019 ని సవరించి భూమి యజమాని సంతకం అవసరాన్ని తొలగించాలి. ఇది ఆచరణ సాధ్యం కానిది మాత్రమే కాకుండా కౌలు రైతుకు అత్యంత అన్యాయం చేస్తున్నది.

2. ప్రస్తుత సంవత్సరంలో ఏ కౌలు రైతు ఏ భూమిలో సాగు చేస్తున్నాడో సమాచారం VRO మరియు వ్యవసాయ సహాయకుడితో సహ గ్రామంలోని దాదాపు అందరికీ తెలుసుకాబట్టి ఇది సులభంగా . ధృవీకరించదగిన సమాచారం. దీని కోసం గ్రామసభలో ధృవీకరణ మరియు గ్రామ సచివాలయంలో జాబితాను ఉంచడం ఆధారంగా పారదర్శక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలికౌలు రైతుల . ఫిర్యాదుల పరిష్కారం కోసం పటిష్టమైన యంత్రాంగం అవసరం. కౌలు రైతుల విషయంలో స్థానిక ప్రభుత్వ అధికారులపై ధృవీకరణ బాధ్యత ఉంచాలి.

3. భూ యజమానులకు ఒకవైపు వారి భూమి యాజమాన్య హక్కుకు ఎలాంటి ముప్పు లేదని తెలియజేయడానికి ప్రభుత్వం విస్తృత ప్రచారాన్ని చేపట్టాలి.

మరోవైపు "కౌలు రైతుల ప్రయోజనాలను కాపాడడానికి ప్రభుత్వం తీవ్రంగా కట్టుబడి ఉంది .అన్ని పథకాలు కౌలు రైతులకు అందిస్తాము. కౌలుదారులకు ఈ ప్రయోజనాలను నిరాకరించడానికి లేదా నిరోధించడానికి భూ యజమానులు చేసే అన్ని ప్రయత్నాలను అధిగమిస్తాము ." అని ప్రభుత్వం

తీసుకునే  దృఢమైన విధానం మాత్రమే కౌలు రైతుల గుర్తింపు కోసం, వారి హక్కులకు  అండగా నిలిచే అవకాశాన్ని కల్పిస్తుంది.

4. CCRC హోల్డర్‌కు హక్కుగా మరియు బాధ్యతగా చట్టంలో ఇప్పటికే నిర్దేశించబడిన వ్యక్తిగత పంట రుణాలను బ్యాంకులు ఇవ్వాలి. కౌలు రైతులకు బ్యాంకు రుణాలను విస్తరించడానికి ప్రభుత్వం విస్తృతమైన యంత్రాంగాన్ని రూపొందించాలిరైతు మిత్ర గ్రూపులు మరియు జాయింట్ లయబిలిటీ . గ్రూపుల రూపంలో కౌలు రైతులకు గ్రూపు రుణాలవిధానాన్ని పటిష్టం చేయాలి. మరింత విస్తృతం చేయాలి.

5. పంట సాగు విషయంలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న అదనపు భారాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి, యజమానిసాగుదారులకు అందించే ప్రయోజనాలకు మించి కౌలుదారులకు ప్రత్యేక ఆర్థిక - .సహాయం అందించాలి

**ప్రభుత్వం ఇటువంటి విధానాన్ని అనుసరించినప్పుడే కౌలు రైతులకు న్యాయం జరుగుతుంది.**

**అనుబంధం 1. సర్వే చేసిన గ్రామ పంచాయితీలు**

| జిల్లా | గ్రామ పంచాయతి | సంఖ్య |
|---|---|---|
| అనంతపురం | అమడుగురు, అమడుగురు మండలం<br>గోపేపల్లి, నల్లమడ మండలం<br>కె. కుంట్లపల్లి, కదిరి మండలం<br>పి. కొత్తపల్లి ఎన్. పి. కుంట మండలం<br>సోమయాజులపల్లి, గండ్లపెంట మండలం<br>తంగేడుకుంట, ఓ.డి. చెరువు మండలం | 6 |
| తూర్పు గోదావరి | దొంతమూరు, పిఠాపురం మండలం<br>కందికుప్ప, కాట్రేనికోన మండలం<br>నేదునూరు, ఐనవోలు మండలం | 3 |
| గుంటూరు | బలుసుపాడు, పెదకూరపాడు మండలం<br>కొత్తపల్లి, అచ్చంపేట మండలం<br>వాణ్ణియిపాలెం, బెల్లంకొండ మండలం | 3 |
| కృష్ణ | కడవకొల్లు, ఉయ్యూరు మండలం<br>కాటూరు, ఉయ్యూరు మండలం | 2 |
| కర్నూలు | బొల్లవరం, కల్లూరు మండలం<br>పడిదేంపాడు, కర్నూలు మండలం<br>ఆర్.కె. పురం, ఆళ్లగడ్డ మండలం | 3 |
| ప్రకాశం | దొడ్డవరం, మద్దిపాడు మండలం<br>రాజంపల్లె, దర్శి మండలం | 2 |
| విశాఖపట్నం | బుచ్చయ్యపేట, బుచ్చయ్యపేట మండలం<br>గడుతూరు, జి. మాడుగుల మండలం<br>మూలపేట మునగపాక మండలం | 3 |
| పశ్చిమ గోదావరి | జీడిగుంట, నిడదవోలు మండలం<br>కుముదవల్లి, భీమవరం మండలం<br>పరిమెళ్ళ, పెంటపాడు మండలం<br>పెనకనమెట్ట, కొవ్వూరు మండలం | 4 |
| వై.ఎస్.ఆర్. కడప | చేమర్లపల్లె, కాజీపేట మండలం<br>మడితాడు, టి. సుండుపల్లె మండలం<br>సీతంపల్లి, ప్రొద్దుటూరు మండలం<br>తూముకుంట, గాలివీడు మండలం<br>తిమ్మసముద్రం, టి. సుండుపల్లె మండలం | 5 |

## అనుబంధం 2. అధ్యయనంలో పాల్గొన్న వారు, సహకరించిన వారు

| District | Volunteers who conducted the study |
|---|---|
| Anantapur | Bhanuja Cheruvu, S Anjaneyulu, C.Adhinarayana, C.Suryam, M.Nareshkumar, Obulappa, P Anjaneyulu, V.Mahesh, Ravindra, Roja, Yellappa Kathi, N Anita, Vishnu Kumar, Pavan, Vinod |
| East Godavari | Beeram Ramulu, Kondababu M, V Ganesh, Gadi Sreenu, Goverdhan Yerragunta, Gundluru Ram Mohan, Kiran Vissa, Narsimulu, Naveen Ramisetty, Sahith Goverdhanam, Sathapathi Nagababu, Ravi, Rajesh Yedida |
| Guntur | Nandamudi Venkateswararao, Rakesh, Shikha Narasimha, Ramu Shilamathi |
| Krishna | B. Kondal Reddy,, Rohit Gutta, Ravi Kanneganti, Kommu Nagarjuna, J Lakshmi Kumari, Merugu Vijaya, Praveen Kolanidu, Sujatha Kishore |
| Kurnool | A Krishna, K Bhaskar, Pothula Shekar, B Kondal, Kommu Nagarjuna |
| Prakasam | Ashok, Nagamani, Ravindra, Pothula Shekar |
| Visakapatnam | G Bhoolaka Naidu, K Dasaradha, K Ramu, Mathe Chittibabu, S Balaji, S Venkata Ramana, Daari Venkatesh, N Geethika, S Venkatesh, Seedari Srinu, Sathapathi Nagababu, R Bujjibabu |
| West Godavari | Dakshayani Thota, Jonagama Narsimulu, SRD Anusha, Avula Rakesh, Lakshmi Y, Kommu Nagarjuna, Pothula Shekar, Yerragunta Goverdhan, Gadi Sreenu |
| YSR Kadapa | Amarnath, Bhaskar, Jampangi Jayanna, Venkataiah, Venkatesh, Adinarayana, Putha Shivareddy, Mangali Sreenivasulu, Yellappa Kathi |
| Chittoor (in progress) | Haribabu, Rehamatullah, Kranthi Kumari |

**Analysis done by:**
KiranKumar Vissa, Naveen Kumar Ramisetty, Deepak Gupta, Sree Harsha Thanneru

**Survey App:** Avni – Developed by Samanvay Foundation

***For more information, contact:***


KiranKumar Vissa: 9701705743, kiranvissa@gmail.com
C. Bhanuja: 9440017188, redskadiri1@gmail.com
Gadi Balu: 9948084888, balu6611@gmail.com
Ravi Kanneganti: 9912928422, kannegantiravi00@gmail.com
Naveen Ramisetty: 9160309301, naveen.ramisetty@gmail.com
B Kondal: 9948897734, bkondalareddy@gmail.com